చురక

అధికార ప్రతి పార్టీలో
ఆత్మస్తుతి పరనింద
అసలు దేంట్లో లేనట్లు
అవినీతి గురువిందజ

అభివృద్ధి స్కీములు
అన్నిట్లో స్కాములే
సర్కారు ఎవరిదైనా
స్వార్థ పురోగాములే

-వేల్పుల
నారాయణ



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 12-4-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:191 పేజీలు:6 వెల: రూ.1/-


## పోలీసుల ఎదుట లొంగిపోయిన 12 మంది మావోయిస్టులు

రాంచీ, ఏప్రిల్ 11: సుమారు 12 మంది మావోయిస్టులు (ఓజీనీతిబబిబ వాబీతీతీవనిటవతీ) పోలీసుల ఎదుట లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. తలపై కోటి రివార్డ్ ఉన్న మావోయిస్ట్ మిసిర్ బెస్రా గ్రూప్‌కు చెందిన వారు లొంగిపోయినట్లు పోలీస్ అధికారి తెలిపారు. జార్ఖండ్‌లోని పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆసియాలోనే అత్యంత దట్టమైన సాల్ అటవీ ప్రాంతమైన సరందా, కోల్హాన్‌లో మావోయిస్టులు తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. ఈ ప్రాంతానికి చెందిన 12 మంది మావోయిస్టులు భద్రతా సిబ్బంది ముందు లొంగిపోయినట్లు సీనియర్ పోలీస్ అధికారి గురువారం తెలిపారు. తలపై కోటి రివార్డ్ ఉన్న మిసిర్ బెస్రా బృందంలోని మావోయిస్టులు సరెండర్ అయ్యారని చెప్పారు.

కాగా, మావోయిస్టుల కంచుకోట అయిన జార్ఖండ్‌లోని సింగ్‌భూమ్ లోక్‌సభ స్థానంలో మే 13న పోలింగ్ జరుగనున్నది. సుమారు దశాబ్ద కాలంగా ఓటింగ్‌కు దూరంగా ఉన్న అంతర్గత ప్రాంతాల ప్రజలు తొలిసారి ఓటు వేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఎన్నికల బృందాలు, పోలింగ్ సామగ్రిని హెలికాప్టర్‌ల ద్వారా ఆయా ప్రాంతాలకు తరలించనున్నారు

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 11:ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి(ఎక్స్‌లో(ట్విటర్) ట్వీట్ చేశారు. జనగామ వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన ఘటన పై ఆయన సకాలంలో స్పందించారు.

రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించడం.. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్‌ని సీఎం అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కేజ్రీవాల్ కు మరో ఎదురుదెబ్బ.. వ్యక్తిగత కార్యదర్శిపై వేటు

న్యూ డిల్లీ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు మరో ఎదురుదెబ్బ తగిలింది. కేజ్రీ వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్ పై వేటు పడింది. అతని నియామక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ విజిలెన్స్ వెల్లడించింది. ఈ మేరకు బిభవ్‌ను విధుల నుంచి తొలగించింది. ఈ తొలగింపు తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు విజిలెన్స్ స్పెషల్ సెక్రటరీ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.విధుల్లో ఉన్న ఓ ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేశాడని బిభవ్‌పై 2007లో నోయిడా పోలీసులు కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తమ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అతడు కేజ్రీవాల్‌కు పర్సనల్ సెక్రటరీగా నియమించే సమయంలో ఈ కేసు వివరాలను వెల్లడించలేదని విజిలెన్స్ విభాగం దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిపింది. ఈ నియామకంలో అవకతవకలు జరిగాయని గుర్తించినట్లు పేర్కొంది. పాలనావ్యవహారాల పరంగా ఇది ఇబ్బందికర పరిణామం అని, ఎలాంటి ముందస్తు వెరిఫికేషన్ లేకుండా మంత్రుల వ్యక్తిగత సిబ్బందిని నియమించడం సరికాదని విజిలెన్స్ విభాగం తెలిపింది. బిభవ్‌పై నమోదైన అభియోగాలు తీవ్రమైనవని, వాటిపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడించింది.ఇదిలా ఉండగా.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బిభవ్ కుమార్‌ను ఈడీ అధికారులు సోమవారం విచారించిన విషయం తెలిసిందే. మనీలాండరింగ్ యాక్ట్ కింద అతడి స్టేట్‌మెంట్‌ను ఈడీ రికార్డు చేసింది. ఈడీ విచారణ అయిన మూడు రోజులకే బిభవ్‌ను విధుల నుంచి తొలగించడం గమనార్హం.బిభవ్‌పై వేటు వేడయంపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించింది. ఈ మేరకు బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. తమ పార్టీని అన్ని విధాలా దెబ్బతీసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించింది. తొలుత తప్పుడు కేసులో సీఎం కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పుడు కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి సహా ఆయన సిబ్బంది మొత్తాన్ని తొలగించే పనిలో పడ్డారని మండిపడింది.

## పదేళ్ల పాటు సీఎంగా రేవంత్ రెడ్డే.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ, ఏప్రిల్ 11: రేవంత్ రెడ్డి సీఎం పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నల్గొండలో ఈద్గా వద్ద సీనియర్ నేత జానారెడ్డితో కలిసి ముస్లింలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి 10 ఏళ్ల పాటు సీఎంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ 10 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నారు. బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. దేశ ఐక్యతకు జరగబోయే ఎన్నికలే నిదర్శనమన్నారు.

కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు లేరన్నారు. అలాగే తమ పార్టీలో గ్రూపులు లేవని కోమటిరెడ్డి అన్నారు. అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని తెలిపారు. ఏకనాథ్ షిండేను సృష్టించిందే బీజేపీ అని కోమటిరెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందన్నారు. పనికి రాని మాటలు, చిట్‌చాట్‌లు బంద్ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలుచుకుంటుందన్నారు. బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలుచుకుంటే తాను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. మా పార్టీ అంతర్గత విషయాల్లో మహేశ్వర్ రెడ్డి జోక్యం చేసుకోవద్దని కోమటిరెడ్డి వెంకటరెడ్డి హితవు పలికారు.

## అదానీతో అనుబంధంపై మోదీని నిలదీసిన రాహుల్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: పారిశ్రామికవేత్త అదానీకే ప్రధాని నరేంద్ర మోదీ అన్ని ప్రయోజనాలను కట్టబెడుతున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తాను ఈ విషయం పార్లమెంట్ వేదికగా చెబితే తన సభ్యత్వాన్ని తీసివేశారని, సుప్రీంకోర్టు జోక్యంతో తాను తిరిగి ఎంపీ పదవి చేపట్టానని రాహుల్ అన్నారు.

రాజస్థాన్‌లోని జోథ్‌పూర్‌లో గురువారం జరిగిన ఎన్నికల ప్రచారసభలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, కాషాయ పార్టీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. ప్రతి పరిశ్రమలో అదానీయే ఎందుకు కనిపిస్తున్నారని తాను అడిగానని, అదానీతో మీకెలాంటి సంబంధం ఉందని ప్రధానిని ప్రశ్నించానని చెప్పారు. కాషాయ పాలకులు ప్రతిగా తన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసి తన ఇంటిని లాగేసుకున్నారని పేర్కొన్నారు.

వారు నా ఇంటిని తీసుకుంటే నేను మౌనంగా ఉంటానని వారనుకున్నారని చెప్పారు. ఇంటి తాళాలను వారికి అప్పగించి మీ ఇల్లు నాకు అవసరం లేదని, నాకు దేశంలో కోట్లాది ఇండ్లున్నాయని, కోట్ల మంది ప్రజల హృదయాల్లో నివసిస్తానని వారికి చెప్పానని రాహుల్ వివరించారు. కొద్ది మంది బడా సంపన్న పారిశ్రామికవేత్తల బాగు కోసమే మోదీ పనిచేస్తున్నారని విమర్శించారు.

## ఉపాధి కూలీలపై తేనేటి గల దాడి.. 100 మంది కూలీలకు గాయాలు

ఆదిలాబాద్, ఏప్రిల్ 11:ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని రేణిగూడ గ్రామంలో గురువారం ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలపైతేనేటీగలు దాడి చేశాయి. సుమారు 100 మంది కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరికి స్థానికంగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి చికిత్స అందించారు. ఇందులో తీవ్రంగా గాయపడిన 30 మందిని రిమ్స్‌కు తరలించారు. గాయపడిన వారిని మాజీ మంత్రి జోగు రామన్నపరామర్శించారు. ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో ఉపాధి కూలీలతోపాటు కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

### నేటి కందం- నేటికీ అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

రైవతకాద్రిన నిలచిన
దైవతమగు కేశవుండు దయతో గనగన్
కైవారము జేసి-యరులు
కైవస మొనరించినారు కబడీ కప్పున్

12-4-2010 పాకిస్థాన్ ను ఓడించి భారత్ కబడీ కప్పు
గెలిచిన రోజు



-రాధశ్రీ
సెల్:9494481210


నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం


## కోర్టులో కవితకు ఎదురుదెబ్బ..రిలీఫ్ ఇవ్వలేమన్న న్యాయస్థానం..

న్యూ డిల్లీ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సీబీఐ అరెస్టు కేసులో రౌస్ అవెన్యూ కోర్టు ముందు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు మరోసారి చుక్కెదురైంది. కవితను సీబీఐ అరెస్టు చేయడాన్ని నిరాకరిస్తూ కవిత కోర్టును ఆశ్రయించారు. సీబీఐ అరెస్టుపై అత్యవసరంగా సీబీఐ స్పెషల్ కోర్టు జడ్జి మనోజ్ కుమార్ బెంచ్ ముందు అప్లికేషన్ ఫైల్ దాఖలు చేశారు. ఎటువంటి నోటీసు ఇవ్వకుండా కవితను సీబీఐ అరెస్ట్ చేసిందని కవిత తరఫు లాయర్లు రాణా, మోహిత్ రావులు వాదనలు వినిపించారు. విచారణ జరిపిన న్యాయస్థానం తన ఎదుట లిక్కర్ కేసుకు సంబంధించిన వాదనలు జరగలేదని జడ్జి మనోజ్ కుమార్ తెలిపారు. ఈ కేసులో ఎలాంటి రిలీఫ్ ఇవ్వలేనని చెప్పారు.సీబీఐ కేసు గురించి ఎలాంటి సమాచారం లేదన్న కోర్టు అత్యవసర జడ్జిమెంట్లపై మాత్రమే వాదనలు జరుగుతున్నాయని తెలిపింది. రేపు ( శుక్రవారం ) ఉదయం 10 గంటలకు రెగ్యులర్ కోర్టు ముందు అప్లికేషన్ ఫైల్ చేయమని సూచించింది. కవిత దాఖలు చేసిన పిటిషన్ ను మెజిస్ట్రేట్ కావేరి భవేజా ధర్మాసనానికి సీబీఐ కోర్టు బదిలీ చేసింది. దీంతో ఈ పిటిషన్ రేపు ఉదయం 10 గంటలకు విచారణకు వచ్చే అవకాశం ఉంది. కాగా.. ఈడీ కస్టడీలో తీహార్ జైలులో ఉండగానే సీబీఐ కవితను అరెస్టు చేసింది. దీంతో అరెస్టయి కస్టడీలో ఉన్న కవిత మరోసారి అరెస్ట్ అయినట్లయ్యింది. అటు ఈడీ.. ఇటు సీబీఐ కూడా అరెస్ట్ చేయడంతో దిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామమే చోటుచేసుకుందని దిల్లీ వర్గాలు చెబుతున్నాయి. కస్టడీలో ఉన్న కవితను సీబీఐ ఏప్రిల్ 6న విచారించింది. విచారణ అనంతరం కవితను అరెస్ట్ చేసింది.

## ఎల్బీనగర్‌లో డ్రగ్స్ ముఠా అరెస్ట్

హైదరాబాద్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాచకొండ కమిషనరేట్ పరిధిలో గురువారం భారీగా డ్రగ్స్ పట్టుబడింది. 5 కిలోల పోపీ స్ట్రా, 1.05 కిలోల ఓపీయం, 24 గ్రాముల హెరాయిన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఏడుగురిని ఎల్ బీనగర్ ఎస్ వోటీ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి కంటైనర్, 8 బైకులు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న రాచకొండ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో లోక్ సభ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ డ్రగ్స్ కలకలం రేపుతున్నాయి.

## బహుజనులు అన్ని రంగాల్లో సమానత్వం సాధించేలా కృషి చేయడమే పూలేకు ఘన నివాళి: కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, సమసమాజ కార్యాచరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. పదేండ్ల తమ పాలనలో సబ్బండ వర్గాల కోసం అమలుచేసిన కార్యక్రమాల వల్ల సామాజిక ప్రగతి కార్యాచరణకు దారితీసిందని గుర్తుచేసుకున్నారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో వెనుకబడిన సమాజంగా తెలంగాణ మారిందని చెప్పారు. ఉద్యమ కాలం నుంచి రగిలిన సబ్బండ వర్గాల చైతన్యం రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేసిందన్నారు. ఈ మొత్తం క్రమంలో మహాత్మా పూలే స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు.

తమ పదేండ్ల పాలన కాలంలో అమలైన పథకాల కార్యాచరణ బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని ద్విగుణీకృతం చేసిందని తెలిపారు. అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. అదే స్ఫూర్తి, కార్యాచరణ కొనసాగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో బహుజనులు సమానత్వం సాధించేలా కృషి చేయడమే ఫూలేకు ఘన నివాళి అన్నారు.

## ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు.. 12న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

హైదరాబాద్, ఏప్రిల్ 11: ఒంటిమిట్ట కోదండరామస్వామివారి ఆలయంలో ఈ నెల 12న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో 17 నుంచి 25 వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. 12న తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలుపుతారు. అనంతరం ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది.

ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. 13న ఆలయంలో ఉదయం పసుపు దంచే కార్యక్రమం చేపట్టనున్నారు. ఏప్రిల్ 17న ప్రారంభము కానున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 22వ తేదీ అత్యంత వైభవంగా జరిగే సీతారాముల కల్యాణంలో ఈ పసుపునే వినియోగించనున్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. షబ్బీర్ అలీకి సీఎం విషెస్



హైదరాబాద్, ఏప్రిల్ 11: సీఎం రేవంత్ రెడ్డి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం రంజాన్ సందర్భంగా హైదరాబాద్‌లో కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీనివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విందు ఆరగించారు. కాగా, రంజాన్ పర్వదినం లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఈ మేరకు ఒక ప్రకటనలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని పేర్కొన్నారు.

## రైతులు ఆర్థికంగా బలోపేతం కోసం పాటుపడుతున్న బీజేపీ ప్రభుత్వం

### -గతంలో రైతుల సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం-ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

జైపూర్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని, రైతుల సమస్యలను గాలికి వదిలేసిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో ఈరోజు 10 కోట్ల మంది రైతులు కిసాన్ సమ్మాన్ నిధి అందుకుంటున్నారని అన్నారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం బీజేపీ ప్రభుత్వం పాటుపడుతున్నదని చెప్పారు.పశు సంపదనూ తమ ప్రభుత్వం పరిరక్షిస్తూ జంతుజాలానికి ఉచిత వ్యాక్సినేషన్ కల్పిస్తున్నామన్నారు. రాజస్థాన్‌లో గురువారం ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ 2024 ఎన్నికలు వికసిత్ భారత్ ప్రచారానికి ఊతమిస్తాయని అన్నారు. కాంగ్రెస్ వదిలేసిన ఎన్నో సమస్యలను తాము గత పదేండ్లలో చక్కదిద్దామని వివరించారు. దశాబ్ధాలుగా గరీబీ హఠావో నినాదాన్ని కాంగ్రెస్ వల్లెవేసిందని, అయితే మోదీ మాత్రం 25 కోట్ల మంది భారతీయులను పేదరికం నుంచి బయటపడేశారని అన్నారు.కాంగ్రెస్ అహంకారంతో దళితులు, గిరిజనులు ఎన్నో కష్టాలు పడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేండ్లుగా పేదల బిడ్డ ప్రధాన సేవకుడిగా మారిన తర్వాత పేదలు పలు సమస్యల నుంచి ఉపశమనం పొందుతున్నారని అన్నారు

## ఫూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్: కేటీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 11:కాలంతో సంబంధం లేకుండా చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పూలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఐఖీ) అన్నారు. కులవివక్ష, అసమానతలపై ఆనాడే ఫూలే పోరాడారని చెప్పారు. విద్యతోనే సమానత్వం వస్తుందని, సావిత్రిబాయితో కలిసి అందరికి విద్య అందించేందుకు కృషి చేశారని తెలిపారు. తెలంగాణలో భవన్‌లో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధసూదన్ చారి, కర్నెప్రభాకర్, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి పూలేకు కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ఫూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటుచేసి నాణ్యమైన విద్య అందించామన్నారు.

గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై రూ.లక్ష 25 వేలు ఖర్చుచేశామని తెలిపారు. జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం కొనసాగిందని చెప్పారు. ప్రతి పాఠశాలను ఇంటర్మీడియట్ కాలేజీకి అప్‌గ్రేట్ చేశామని, బీసీ విద్యార్థుల కోసం 33 డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ ఇచ్చామన్నారు. ఈ విషయంలో దళిత, గిరిజన, బహుజన, అగ్రవర్ణ పేదలనే వివక్ష చూడలేదని చెప్పారు. టాటాలు, బిర్లాలు మాత్రమే ముఖ్యంకాదని, తాతలనాటి కులవృత్తులు కూడా అంతే ముఖ్యమని ఆచరణాత్మకంగా వాటికి ఒక్క రూపును, గౌరవాన్ని అందించామన్నారు. దేశమంతా స్కిల్ డెవలప్మెంట్ గురించి మాట్లాడుతున్నప్పుడు.. శతాబ్దాలుగా అందుబాటులో ఉన్న బహుజన వర్గాల నైపుణ్యం గురించి మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తుచేశారు. అగ్గిపెట్టెలో పట్టిన చీర నేసే నేతన్న నైపుణ్యాన్ని తిరిగి గుర్తించామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉన్న అద్భుతమైన నైపుణ్యాన్ని కాపాడి వాటికి భద్రత ఇచ్చి వారికోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. యాదవులు, ముదిరాజులు తమ వృత్తి నైపుణ్యం ద్వారా దేశంలోనే రాష్ట్రాన్ని తమ రంగాల్లో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. అదేవిధంగా ఒకప్పుడు ఊపిరి తీసుకునే నేతన్నలను ఈరోజు ఊపిరి పీల్చుకునే విధంగా తయారు చేశామన్నారు. కేసీఆర్ పథకాలతో నేత కార్మికులు నిలబడ్డారని, గీత కార్మికులకు సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఎంబీసీల కోసం వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. దళితబంధు, బీసీ బంధు, రైతుబంధు లాంటి పథకాలు ఆయా వర్గాల దశ మార్చాయని తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా బడుగు బలహీన వర్గాలకు సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. అదేవిధంగా పార్లమెంట్ జనరల్ సీట్లలో సగం బీసీలకే ఇచ్చారని తెలిపారు. తద్వారా బీసీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని చెప్పారు. కేవలం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసమే కాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయ అవకాశాల కోసం కూడా పాటుపడుతున్న పార్టీ తమదని చెప్పారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, వారి నుంచి ఓట్లు దండుకునేందుకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మహాత్మ ఫూలే పేరుతో రూ.20 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ పెడతామన్నారని, అయితే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కేటాయించలేదని చెప్పారు. రానున్న బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఎంబీసీలకు ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని చెప్పారని, ఆ మాటను నిలుపుకోవాలన్నారు. బీసీలకు అంతర్జాతీయ స్థాయి గురుకులాలు పెడతామన్నారని, మండలానికి ఒకటి చొప్పున వెంటనే ప్రారంభించాలన్నారు. రాబోయే మూడేండ్లలో ద్విశతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే సమున్నత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీలో జ్యోతిబా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తమ నాయకురాలు కవిత డిమాండ్ చేశారని గుర్తుచేశారు. బీసీల విషయంలో కేవలం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన హామీలని ఆచరణలో పెట్టాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పాలనలతో అంతా అస్తవ్యస్తంగా మారింది.. కొప్పుల ఈశ్వర్ ఫైర్



హైదరాబాద్, ఏప్రిల్ 11: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అంతా అస్తవ్యస్తంగా మారిందని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. గురువారం వెల్గటూర్ మండలం శాఖాపూర్, గొల్లపల్లి మండలం చిల్వకొడూర్‌తోపాటు పెద్దపల్లిలోని చందపల్లిలో ముస్లింలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను చిన్నచూపు చూస్తున్నదని అన్నారు. రంజాన్ వేళ కనీసం తోఫాలు కూడా ఇవ్వరా అని మండిపడ్డారు. అన్ని మతాలను సమానంగా చూసి, ముస్లింలకు పెద్దపీట వేసి.. అండగా నిలిచిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలో వ్యవసాయ రంగ అభివృద్ధికి కేసీఆర్ ఒక ప్రణాళికతో ముందుకు సాగారని.. ఇప్పుడా సెటప్ అంతా చెదిరిపోయిందని కొప్పుల ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగు నీరు ఇవ్వకుండా, రైతు బంధు, రుణమాఫీ, పంటకు 500 బోనస్ హామీలను గాలికొదిలేసిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో టేలెండ్ ప్రాంతాలకు కూడా సాగునీరు అందించామని, ఎక్కడా కూడా ఒక్క ఎకరం ఎండిపోయిన దాఖలాలు లేవని అన్నారు. సంవత్సరానికి కోటి 20లక్షల ఎకరాల్లో పంటలు పండించుకున్నామని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ పాలనలో సాగునీరందక యాసంగిలో 20లక్షల ఎకరాలకు పైగా పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కన్నీరు పెడుతున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహించారు. ఇప్పటికే 209 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా స్పందించకపోవడం బాధాకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రైతాంగం ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు.

# నూతన సమాజానికి మార్గదర్శకుడు పూలే



ఖమ్మం, ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి): నూతన సమాజానికి విద్య మాత్రమే ఆలంబనమని, నాడు మార్గదర్శకత్వం వహించిన మహాత్ముడు పూలే అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు, సీనియర్ లెక్చరర్, ఉద్యమకారిణి కే. విజయలక్ష్మి లు కొనియాడారు. గురువారం ఖమ్మం నగరంలో సావిత్రి మాత సైన్యం రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత పూలే చిత్రపటానికి పూలమాల లు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనాటి సామాజిక పరిస్థితుల నేపథ్యంలో చదువు యొక్క ప్రాధాన్యతను గుర్తించి, ఆ చదువు తోనే బడుగు, బలహీన వర్గాల సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా నూతన సమాజ నిర్మాణం జరుగుతుందని విశ్వసించిన పూలే అందుకు అనుకూలంగా నిర్మాణ పనులు ప్రారంభించారని పేర్కొన్నారు. పూలే ఆలోచన, కార్యాచరణ, నిబద్ధత, దార్శనికత కారణంగానే నేడు ఎంతోమంది బడుగు బలహీన వర్గాలు ఉన్నత పదవులను అధిరోహించగలిగారని తెలిపారు. విద్య మాత్రమే కాకుండా ఇతర సామాజిక రుగ్మతలపై కూడా అలుపెరగని పోరాటం చేసిన యోధుడు మహాత్మా పూలే అని చెప్పారు. నేటి పరిస్థితుల నేపథ్యంలో కూడా పూలే సిద్ధాంతం ఆచరణీయమన్నారు. పూలే స్ఫూర్తి తో భవిష్యత్తు ఉద్యమాలను, ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వీరనారి సావిత్రి మాత సైన్యం రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం గౌరవ సలహాదారు లు షేక్ నజీమా, సంఘం జిల్లా కన్వీనర్ ఉపేంద్రబాయి, కో-కన్వీనర్ ఎం.ఝాన్సీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్, బట్టు రాజేందర్, దీనకుమారి, వీరన్న నాయక్, కృష్ణవేణి, సునీత, లక్ష్మి, ఉష, జ్యోతి, కల్పన, స్వరూప, జంగిపల్లి రవి, నాగేశ్వరావు, రాధిక, రవీందర్ నాయక్, సతీష్ నాయక్, రాము, శ్రీను ,నాగరాజు, సురభి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యాపిల్ పరికరాల ఉత్పత్తి కేంద్రంగా భారత్..

## -రూ.14 బిలయన్ డాలర్ల మార్కెట్‌కు చేరువ

న్యూ ఢిల్లీ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: భారత్‌లో యాపిల్ ఐఫోన్ల ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగినట్లు బ్లూమ్ బర్గ్ నివేదిక వెల్లడించింది. బుధవారం వెలువడిన ఈ నివేదికలోని వివరాల ప్రకారం.. 2023లో భారత్‌లో యాపిల్ సంస్థకు చెందిన ఐఫోన్ల ఉత్పత్తి విపరీతంగా పెరిగింది.

ఆ ఏడాది సుమారు 14 బిలియన్ల డాలర్ల ఖరీదైన ఐఫోన్లను భారత్‌లో తయారు చేశారు. ఇది గతంతో పోల్చితే రెండింతలని అధికారులు చెబుతున్నారు. అయితే చైనాపై యాపిల్ కంపెనీ దృష్టి సారించకపోవడం వల్ల భారత్ లో యాపిల్ ఉత్పత్తి జోరు పెరిగినట్లు తెలుస్తోంది.

మన దేశంలో సుమారు 14 శాతం యాపిల్ ఉత్పత్తులు జరుగుతున్నట్లు బ్లూమ్ బర్గ్ వెల్లడించింది. అంటే ప్రపంచవ్యాప్తంగా 7 యాపిల్ పరికరాలు ఉత్పత్తి అయితే అందులో ఒకటి భారత్‌లోనే తయారవుతుందన్నమాట. భారత్‌లో ఉత్పత్తి పెంచడం వల్ల ఇన్నాళ్లూ చైనాపై ఆధారపడ్డ యాపిల్ సంస్థ ఇప్పుడు ఆ దేశంపై తన అవసరాన్ని తగ్గించుకుంటోంది.

# జ్యోతిబాపులే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి): మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఘనంగా నివాళులర్పించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జ్యోతిబాపులే చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే అందించిన సేవలను, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధి కోసం అనితరసాధ్యమైన రీతిలో కొనసాగించిన కృషిని గుర్తు చేసుకున్నారు. పూలే జయంతి కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి.గణేష్, దుర్గాప్రసాద్, క్యాంప్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధునిక సంస్కర్తలలో మహోన్నతుడు మహాత్మ జ్యోతిబాపూలే

## –డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు




హైదరాబాద్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సంస్కరణలతో సామాజిక మార్పుకు, చైతన్యవంత సమాజ నిర్మాణానికి బాటలు వేసిన ఆధునిక సంస్కర్తలతో ఆద్యుడు మహాత్మ జ్యోతిబాపూలే అని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు రావు అన్నారు.పూలే 198వ జయంతి సందర్భంగా నగరంలోని అంబర్ పేట్ ఆలీ కేఫ్ వద్దగల "పూలే విగ్రహం"కు పూలమాలవేసిడాక్టర్ వకుళాభరణం ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నవయుగ వైతాళికుడిగా పూలే చేసిన సేవలు అమూల్యమైన అన్నారు. స్త్రీ విద్య వ్యాప్తి, అంటరాని తనం నిర్మూలన, స్వేచ్ఛ, సమానత్వం సాధించే దిశగా మహాత్మా పూలే కృషి, సాధించిన ఫలితాలు చరిత్ర పుటలలో సుస్థిరంగా నిలుస్తాయన్నారు. సామాజిక వేత్తలకు, ఉద్యమ నాయకులకు, ప్రభుత్వాలకు ఆయన సేవలు ఎప్పటికీ స్ఫూర్తివంతంగా నిలుస్తాయని డాక్టర్ వకుళాభరణం పేర్కొన్నారు

# భారత్‌లోకి ప్రవేశించే ఉగ్రవాదులను వెంటాడి మరీ మట్టు పెడతాం

## – హోమ్ శాఖా మంత్రి రాజ్ నాథ్ సింగ్

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఉగ్రవాదాన్ని అరికట్టడం పాకిస్థాన్ కు చేతకాకపోతే, భారత్ సహకారం అందించగలదని రాజ్ నాథ్ సింగ్ జాతీయ మీడియా ఇంటర్వ్యూలో తెలిపారు. భారత్ లోకి ప్రవేశించి తప్పించుకునే ఉగ్రవాదులను వెంటాడి మరీ మట్టు పెడతామని హెచ్చరించారు. భారత్ ఏ దేశంపై దాడి చేయదని కానీ భారత్ లో శాంతికి భంగం కలిగించాలని ప్రయత్నిస్తే మాత్రం ఊరుకోబోమని అన్నారు. ఇదిలా ఉండగా పాకిస్థాన్ లో చోటు చేసుకుంటున్న ఉగ్రవాదుల మిస్టరీ హత్యల వెనుక భారత్ హస్తం ఉందని యూకె పత్రిక 'ది గార్డియన్' ఇటీవల ఓ రిపోర్టులో రాసింది. కానీ దానిని భారత విదేశాంఖ తీవ్రంగా ఖండించింది. 'టార్గెట్ హత్యలు చేయడమన్నది భారత్ విధానం కాదు' అని ఖరాఖండిగా తెలిపింది. రాజ్ నాథ్ సింగ్ వ్యాఖ్యలపై పాకిస్థాన్ విదేశాంగ శాఖ స్పందించింది. ఆయన వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయని పేర్కొంది.

# కన్నుల పండుగ రంజాన్ వేడుకలు-నిర్మల్ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు



ఆదిలాబాద్, ఏప్రిల్ 11:ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన ఈదు ఉల్ ఫితర్ ను పురస్కరించుకుని గురువారం నిర్మల్ పట్టణంలోని ఇదిగో వద్ద ముస్లిం సోదరులు ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సుగుణ ఈదుల్ ఫిత్ర్ పర్వదినం సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్గమ్ వద్ద ముస్లిం సోదరులకు ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీహరి రావు పిల్లలు, పెద్దలతో ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా అల్లా దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ముస్లిం సోదరులు, సోదరీమణులు, నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి అయిదుసార్లు నమాజ్ తో పాటు తరావీహ్, ప్రత్యేక నమాజ్ ఆచరించి అల్లా ముందు శిరస్సు వంచి విధేయతతో ప్రార్థించారని, వివిధ రూపాల్లో పేదలకు సహాయం చేయడం చాలా గొప్ప విషయమున్నారు. ఈసందర్భంగా ఆత్రం సుగుణ మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో సదక, ఫిత్రా, జకాత్, లాంటి ఆచారాలతో పేదలకు చేయూత ఇవ్వడం చాలా గొప్ప కార్యమన్నారు. నెల రోజులు ఉపవాస దీక్షలు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణతో పాటు పట్టణ అధ్యక్షులు నందేడపు చిన్ను, మాజీ మునిసిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, కౌన్సిలర్లు తారక వాణి రఘువీర్, కొంతం గణేష్, పూదరి అరవింద్, చిరంజీవి, నర్సారెడ్డి, తదితరులు ఉన్నారు.

# గెలిపించండి.. అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా- ఈటెల రాజేందర్



హైదరాబాద్, ఏప్రిల్ 11:ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని 10సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చేశారని మల్కాజ్గిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హస్తినాపురం డివిజన్ టీఎన్ఆర్ సులక్షణ గేటెడ్ కమ్యూనిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సామరంగారెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

కంప్యూటర్ యుగంలో ఐదు దశాబ్దాలుగా పాలించిన ఎంతో మంది ప్రధానులు చేయలేని అభివృద్ధి దశాబ్ద కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ చేసి చూపించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో చేసిన దొంగ వాగ్దానాలు ఏవైతే ఉన్నాయో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పునరావృతం అవుతున్నాయని దీనిని ప్రజలు గమనించాలని కోరారు.

అన్ని రకాల విషయ పరిజ్ఞానంలో మేధా సంపత్తులు మల్కాజ్గిరి ప్రజలే ముందున్నారని ఆయన అన్నారు. మినీ ఇండియా అని పిలుచుకునే మల్కాజ్గిరి పార్లమెంటు ప్రజలు విజ్ఞులని ఆలోచించి తమ ఓటు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీజేపీ అధ్యక్షులు నరేష్ యాదవ్, అమరేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, రాజేందర్ ప్రసాద్, మాధవరెడ్డి, రాజేందర్, మహేందర్ రెడ్డి, రాజ వర్ధన్, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వివేక్ కుటుంబంలో 3 టిక్కెట్లు ఎలా ఇస్తారు

## -కాంగ్రెస్ నేత మోత్కుపల్లి నర్సింహులు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కాంగ్రెస్ నేత మోత్కుపల్లి నర్సింహులు సంచలన వ్యాఖ్యలు చేశారు. 80 లక్షల మంది ఉన్న మా మాదిగలకు ఒక్క టికెట్ ఇవ్వరు కానీ.. గడ్డం వివేక్ కుటుంబంలో మాత్రం 3 టిక్కెట్లు ఎలా ఇస్తారంటూ ఆయన నిలదీశారు. ఒక్క సీటుకు కూడా మా మాదిగలు అర్హులు కారా? మా మాదిగ కులానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పది మంది సీఎంలను చూశాను కానీ.. ఈ రకంగా మాదిగలకు టికెట్ ఇవ్వకుండా ఎవరూ లేరన్నారు. మాదిగలు ఓట్లు వేయకపోతే కాంగ్రెస్ భవిష్యత్ ఏంటీ? అంటూ ఆయన ప్రశ్నించారు. ఓ కాంగ్రెస్ నాయకుడిగా బాధపడుతున్నానన్నారు. మాదిగ జాతికి రిజర్వేషన్ లేనట్లుగా.. మూడు స్థానాల్లో ఒక్కటి కూడా కేటాయించకుండా అన్యాయం చేస్తుందని.. ఇది మాదిగ జాతికి అవమానకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ కోసం రోజు ప్రయత్నం చేస్తున్నా ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం మోత్కుపల్లి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# బీఆర్ఎస్ ప్రచార రథాలు షురూ.. సంగారెడ్డిలో ప్రారంభించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



మెదక్, ఏప్రిల్ 11:(నేటినిజం ప్రతినిధి):మెదక్ లోక్?సభ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకార్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ప్రచార రథాలను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ. .సంగారెడ్డి నియోజకవర్గం నుంచి వెంకట్రామిరెడ్డికి భారీ మెజార్టీ ఇస్తామని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుందన్నారు. పాలన అనుభవం ఉన్న వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాణిక్యం, మామిళ్ల రాజేందర్, బుచ్చిరెడ్డి, నరహరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మరో నాలుగు రోజులే..కొత్తగా ఓటు నమోదుకు ఈసీ అవకాశం

హైదరాబాద్, ఏప్రిల్ 11:ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం అని అంటారు. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి మరో నాలుగు రోజుల గడువు మాత్రమే ఉంది. సోమవారంలోగా దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం ఉంటుంది. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునేందుకుగాను ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఎన్నికల అధికారులు పట్టుదలతో ఉన్నారు. ఇందుకోసం ఇప్పటికే ఓటు హక్కుపై అవగాహనా సదస్సులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు మరింత సమయం ఇచ్చారు. లోక్ సభ ఎన్నికల తుది జాబితాను మొదట ఫిబ్రవరి 8న ప్రకటించారు. కాని ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు మరింత సమయం ఇచ్చారు అధికారులు. ఫిబ్రవరి 8 నుంచి ఈ నెల 15 వరకు దరఖాస్తు చేసుకున్న వారి పేర్లతో తుది జాబితాను ఈ నెల 25న ప్రకటించనున్నారు.

రాష్ట్రంలో ఏప్రిల్ 15 వరకు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఈలోగా జాబితాలో ఓటు ఉందో లేదో పరిశీలించుకుని.. లేని పక్షంలో నమోదు చేసుకోవాలని సూచించింది. ఇతర ప్రాంతాల నుంచి తెలంగాణకు వచ్చిన వారు లేదా ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకోని వారు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం తెలిపింది. ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ ఏటా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు నెల ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చునని ఎన్నికల సంఘం ప్రకటించి ఎప్పటికప్పుడు జాబితాలు వెలువరిస్తోంది.

### మార్పులు చేర్పులు చేసుకోవచ్చు..

2006 మార్చి 31లోగా పుట్టిన వారు తమ పేరును ఓటర్ జాబితాలో నమోదు చేసుకునేందుకు ఫాం -6లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఫాంతోపాటు వయస్సు ధృవీకరణ పత్రం, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జతచేసి బూత్ లెవల్ ఆఫీసర్ కు అందించాల్సి ఉంటుంది. ఓటరు జాబితాలో పేరు గల్లంతైన వారు ఈ ఫాం 6 ద్వారా మరోసారి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. తాజాగా జాబితాను ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించింది. అందులో పేరు లేనివారు కొత్తగా నమోదు చేసుకోవాలనుకునే వారు ఫారం-8 దరఖాస్తును ఆన్‌లైన్‌లో లేదా నియోజకవర్గ ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారి లేదా పోలింగ్ కేంద్రం అధికారికి ప్రత్యక్షంగానైనా అందజేయవచ్చు. మార్పుచేర్పులకూ అవకాశం ఉంటుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఓటు నమోదు చేసుకునేందుకు.. https://nvsp.in, https://ceotelangana.nic.in , https://voters.eci.gov.in/ వెబ్‌సైట్‌ను సంప్రదించాలి సూచించింది.

# జనగామ అదనపు కలెక్టర్ కు రేవంత్ ప్రశంసలు..

హైదరాబాద్, ఏప్రిల్ 11: రైతులను మోసం చేసిన వారిపై జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ కేసులు పెట్టించారు. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను అభినందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'జనగామ వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన ఘటనపై సకాలంలో స్పందించి? రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించిన? నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ గారికి నా అభినందనలు' అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్‌లో ప్రశంసించారు.

కాగా, ధాన్యం కొనుగోళ్ల అంశంపై సీఎం ట్వీట్ చేశారు. ధాన్యం కొనుగోళ్ల అంశంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు జడ్పీ చైర్ పర్సన్ సరిత

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11: జోగులంబ గద్వాల జిల్లా ప్రజలకు జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం గద్వాలలో ఈద్గా వద్ద నిర్వహించిన ప్రార్థనలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

రంజాన్ పర్వదినం అందరిలో సోదర భావాన్ని పెంపొందించి, మనలో నూతన ఉత్సాహాన్ని నింపాలని అల్లా దీవెనలతో ప్రజలంతా సంతోష ంగా ఉండాలన్నారు. దాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండగ ముస్లిం మిత్రులందరు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆమెతో మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.


# రంజాన్ నెల రోజుల్లో పది లక్షల పేట్ల బిర్యానీ లాగించేసిన హైదరాబాదీలు

హైదరాబాద్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బిర్యానీ అంటే ఇష్టపడని వారెవరైనా ఉంటారా..? చెప్పండి. ఆ వాసనకే కడుపు నిండిపోతోంది. ఇక మన హైదరాబాద్ బిర్యానీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దేశం మొంత్తంగా హైదరాబాద్ బిర్యానీ టాప్‌లో ఉంటుంది. విదేశీయులు కూడా ఈ బిర్యానీని ఎక్కువగా ఇష్టపడుతుంటారు. ఇతర రాష్ట్రాల ప్రజలు నగరానికి వస్తే కచ్చితంగా బిర్యానీ తినకుండా వెనుతిరిగి వెళ్లరు. అంతటి రుచికరమైన బిర్యానీని రంజాన్ మాసం సందర్భంగా నగరవాసులు తెగ లాగించేశారట. ఈ రంజాన్ నెల రోజుల వ్యవధిలోనే ఏకంగా పది లక్షల పేట్ల బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లు ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ తాజాగా వెల్లడించింది. ఈ ఏడాది రంజాన్ మాసం మార్చి 11న ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇవాళ్టితో ముగిసింది. దీంతో మార్చి 11 నుంచి ఏప్రిల్ 8 వరకూ దేశవ్యాప్తంగా ఫుడ్ డెలివరీ ఆర్డర్ల గురించి వివరాలను స్విగ్గీ తాజాగా వెల్లడించింది. ఈ నెల రోజుల్లో దేశవ్యాప్తంగా ఏకంగా 60 లక్షల పేట్ల బిర్యానీ ఆర్డర్లు డెలివరీ చేసినట్లు స్విగ్గీ తెలిపింది. సాధారణ రోజుల కంటే ఇవి 15 శాతం ఎక్కువ అని పేర్కొంది. ఇక దేశవ్యాప్తంగా బిర్యానీ ఆర్డర్లలో హైదరాబాద్ టాప్‌లో ఉన్నట్లు స్విగ్గీ వెల్లడించింది. నెల రోజుల్లోనే 10 లక్షల పేట్ల బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లు తెలిపింది. బిర్యానీతోపాటు హలీమ్ ఆర్డర్లలోనూ నగరవాసులు రికార్డు సృష్టించినట్లు తెలిపింది. ఈ నెలలో ఏకంగా 5.3 లక్షల హలీమ్ ఆర్డర్లు వచ్చినట్లు పేర్కొంది. రంజాన్ మాసం సందర్భంగా సాయంత్రం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు ఇఫ్తార్ ఆర్డర్లు 34 శాతం పెరిగాయని తెలిపింది. ఆర్డర్లలో ఎక్కువగా చికెన్, మటన్ బిర్యానీ, హలీమ్, సమోసా, ఫలుదా, ఖీర్ ఉన్నాయని స్విగ్గీ తెలిపింది. మొత్తంగా హలీమ్ ఆర్డర్లు 1454.88 శాతం, ఫిర్ని 80.97 శాతం పెరిగినట్లు తెలిపింది. మాల్పువా ఆర్డర్లు 79.09 శాతం, ఫలుదా 57,93 శాతం, డేట్స్ 48.40 శాతం ఆర్డర్లు పెరిగినట్లు తెలిపింది. ముంబై, హైదరాబాద్, కోల్‌కతా, లక్నో, భోపాల్, మీరట్‌లో ఇఫ్తార్ స్వీట్ డిష్‌ల ఆర్డర్‌లు గణనీయంగా పెరిగినట్లు స్విగ్గీ వెల్లడించింది.

# జ్యోతిబాపూలే 150 అడుగుల విగ్రహాన్ని ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి

## – బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ డిమాండ్

హైదరాబాద్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); సంఘ సంస్కర్త,



వెనుకబడిన వర్గాల ఆశాకిరణం మహాత్మా జ్యోతిబా పూలే 150 అడుగుల విగ్రహాన్ని నెక్లెస్ రోడ్ లో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ డిమాండ్ చేశారు. జ్యోతిబా పూలే 198వ జయంతిని బాగ్ లింగంపల్లిలోని బీసీ రాజ్యాధికార సమితి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిబా పూలే పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం అంబర్పేట్ లోని జ్యోతిభాపూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. భవిష్యత్ బీసీలదేనని నినదించారు ..తదనంతరం మీడియాతో మాట్లాడుతూ బడుగుల ఉన్నతికి జ్యోతిబా పూలే చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. నెక్లెస్ రోడ్ లో అంబేద్కర్ భారీ విగ్రహం తరహాలోనే జ్యోతిబాపూలేకు కూడా 150 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.. చారిత్రక అంశాలతో కూడిన పూలే స్మృతివనాన్ని నెక్లెస్ రోడ్ లో ఏర్పాటు చేయాలన్నారు ఇదే ప్రాంగణంలో జ్యోతిబా పూలే పేరిట బీసీ నాలెడ్జ్ పార్క్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వంద కోట్లతో నిధని ఏర్పాటు చేసి ప్రతి ఏటా జ్యోతిబా పూలే పేరిట సంఘ సంస్కర్తలకు అవార్డులు ప్రధానం చేయాలని దాసు సురేష్ సూచించారు. భారత అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను జ్యోతిబా పూలేకు ఇవ్వాలని, పూలే జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి దాసు సురేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ తులసి శ్రీమాన్, మీడియా కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్ సిటీ కమిటీ సభ్యులు ప్యారసాని దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు

# పార్టీలు మారిన ఎమ్మెల్యేల ఇంటి ముందు సావు దప్పు కొడతాం

## –హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫైర్ అయ్యారు. గురువారం బీఆర్ఎస్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నిప్పులు చెరిగారు. కేసీఆర్ పెట్టిన భిక్షతో గెలిచి నేడు పార్టీ మారడం సిగ్గు చేటన్నారు. నిజంగా రోషం ఉంటే కడుపుకు అన్నం తింటుంటే, మీరు నిజంగా మొగోల్లు అయితే రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలువాలని సవాల్ విసిరారు. ఎవరిని కూడా వదిలే ప్రసక్తే లేదన్నారు. ఆ ముగ్గురి నియోజకవర్గాల్లో బై ఎలక్షన్స్ వస్తాయని, వారి డిపాజిట్ గల్లంతవడం ఖాయమని పేర్కొన్నారు. పార్టీలు మారిన ఎమ్మెల్యేల ఇంటి ముందు ధర్నాలు చేసి.. సావు దప్పు కొడతామని హెచ్చరించారు. స్వార్ధ ప్రయోజనాల కోసమే పార్టీలు మారారని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# నల్లకుంట అంబర్పేట్ శతాబ్ది భవనంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



హైదరాబాద్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);హైదరాబాద్ నల్లకుంట అంబర్పేట్ శతాబ్ది భవనం లో శివసేన పార్టీ ఆధ్వర్యం లో మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి నేతలు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో న్యూ ఇండియా పార్టీ ఉపాధ్యక్షులు మాదరబోయిన నర్సయ్య, శివసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంద్రపు సుధర్శన్ ,అధికార ప్రతినిధి గౌటే గణేష్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక లకడంపల్లి నర్సిములు, కొట్ర సంపత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బడుగుల బాలకృష్ణ,. వెంకటేష్, రంగుల వేణు, అడ్వకేట్ పెంటం రాజేష్,పెం టం యాదగిరి, రెడ్డిపాక చిన్న, కొయ్యాడ రమేష్, సురేష్×.బొమ్మ రాజు కృష్ణ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధనా కార్యదర్శి సుదర్శన్ మాట్లాడుతూ సామాజిక విముక్తి ప్రదాత ,అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన వ్యక్తి. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసారు. ఆయన బాలికల కోసం మొదటి పాఠశాలను పూణేలో ప్రారంభించారు. ఆయన సమాజానికి చేసిన సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని యువతను కోరారు

# ముస్లిం కుటుంబాలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



ఖమ్మం, ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి): చింతకాని, కొణిజర్ల మండలలో వందనం, అమ్మపాలెం గ్రామాల్లో షేక్ పాషా, దూదేకుల సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గాలిబ్ పాషాల ఆహ్వానం మేరకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా వారి ఇంటి వద్ద తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, మాజీ వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మ రోశయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాయల పుల్లయ్య, మాజీ డైరెక్టర్ కొనకంచి మోషే, జిల్లా నాయకులు పొట్లపల్లి శేషగిరిరావు, తనికెళ్ళ ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు, నాయకులు రంగు సత్యనారాయణ, పెరిక రామారావు, కనగంటి రావు, కోసూరి నాగ, కోటి, నవీన్, తదితరులున్నారు.

# ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించేందుకు ఎస్‌బిఐ నిరాకరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఎన్నికల కమిషన్ (ఈసి)కి అందజేసిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఆర్టీఐ చట్టం కింద వెల్లడించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) నిరాకరించింది. అయినప్పటికీ ఆ రికార్డులు పోల్ ప్యానెల్ వెబ్‌సైట్‌లో, పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి. ఎలక్టోరల్ బాండ్ల పథకం "రాజ్యాంగ విరుద్ధం, స్పష్టంగా ఏకపక్షం" అని పేర్కొంటూ, ఏప్రిల్ 12, 2019 నుండి కొనుగోలు చేసిన బాండ్ల పూర్తి వివరాలను ఈసికి అందించండి అని సుప్రీంకోర్టు ఫిబ్రవరి 15న ఎస్ బిఐని ఆదేశించింది, అది తన వెబ్‌సైట్‌లో సమాచారాన్నిమార్చి 13న ప్రచురిస్తుందని తెలిపింది. మార్చి 11న, గడువును పొడిగించాలని కోరుతూ ఎస్‌బిఐ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది , మార్చి 12న పని వేళలు ముగిసేలోగా ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఈసికి వెల్లడించాలని ఆదేశించింది. ఆర్‌టిఐ కార్యకర్త కమోడోర్ (రిటైర్డ్) లోకేశ్ బాత్రా మార్చి 13న ఎస్‌బిఐని ఆశ్రయించి, సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత ఈసికి అందించిన ఎలక్టోరల్ బాండ్ల పూర్తి డేటాను డిజిటల్ రూపంలో ఇవ్వాలని కోరారు. సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) కింద ఇచ్చిన రెండు మినహాయింపు నిబంధనలను ఉటంకిస్తూ బ్యాంక్ సమాచారాన్ని తిరస్కరించింది. అవి: సెక్షన్ 8(1)(ఇ) విశ్వసనీయ సామర్థ్యంలో ఉన్న రికార్డులకు సంబంధించినది, విత్‌హోల్డింగ్‌ని అనుమతించే సెక్షన్ 8(1)(జె) వ్యక్తిగత సమాచారం. ఇప్పటికే ఈసి వెబ్‌సైట్‌లో ఉన్న సమాచారాన్ని ఎస్ బిఐ తిరస్కరించడం "విచిత్రం" అని బాత్రా పిటిఐ కి తెలిపారు.

# అంబేద్కర్ యువజన సంఘం టిఎస్ఎస్‌పి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిభా పూలే 198వ జయంతి

## – మహాత్మ పూలేకు భారతరత్న ప్రకటించాలి: ధమళ్ళ సత్యం



ఖమ్మం, ఏప్రిల్ 11: (నేటినిజం ప్రతినిధి): అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన సత్యం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ...మహాత్మ పూలే కి భారతరత్న ఇవ్వాలని సంఘం నుండి డిమాండ్ చేశారు. సామజిక విప్లవకారుడు బడుగుల ఆశాజ్యోతి మహిళలకు విద్య నదించిన మహానుభావుడు పూలే అని వారు కొనియాడారు. అనంతరం మహిళకు, పిల్లలకు పండ్లు, పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్పన, ఝన్సీ, ఖాన్, శ్రీను, అన్నపూర్ణ, జ్యోతి, తులసి, రమేష్, కొండలు, లక్ష్మి, విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లా దయతో ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురవాలి..

## –గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, –బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11: గద్వాల పట్టణం, రాఘవేంద్ర కాలనీలో గల ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని, తద్వారా అన్ని వర్గాల ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో జీవించేలా అల్లాను ప్రార్థించాలని ముస్లిం సోదరులను కోరారు.

తెలంగాణ రాష్ట్రం గద్వాల ప్రాంతంపై అల్లా దయ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గద్వాల మండలం, గోనుపాడు ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, గద్వాల పిఎసిఎస్ చైర్మన్ సుభాన్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ విజయ్ కుమార్ జడ్పిటిసి రాజశేఖర్, కౌన్సిలర్లు నాగిరెడ్డి, మురళి, నరహరి శ్రీనివాసులు, విష్ణుప్రియ దౌలు, పట్టణ అధ్యక్షులు గోవింద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమను వైసీపీ కలహాల సీమగా మార్చింది : పవన్

అమరావతి, ఏప్రిల్ 11:పచ్చని అందమైన కోనసీమను వైసీపీ ప్రభుత్వం కలహాల సీమగా మార్చేందుకు ప్రయత్నించిందని పవన్ కళ్యాన్ మండిపడ్డారు. కోనసీమ అంబేడ్కర్ జిల్లా పి. గన్నవరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ? టీడీపీ–జనసేన–బీజేపీ కలిసి త్రివేణి సంగమంలా ఈ రాష్ట్రాన్ని కాపాడుతాయని పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారు. యువతకు భరోసా ఇవ్వడానికి, ఈ ప్రాంతానికి కొబ్బరి బోర్డు తీసుకురావడానికి కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. కోనసీమకు కొబ్బరి అనుబంధ పరిశ్రమలు రావాలి. 5 కోట్ల మంది ప్రజలను కాపాడేందుకు, రైతు కన్నీరు తుడిచేలా కూటమి అండగా నిలుస్తుంది. రైతుభరోసా కేంద్రాలు కాకినాడ మాఫియా డాన్ చేతుల్లోకి వెళ్లాయి అని పవన్ వ్యాఖ్యానించారు.

# నేటి యువత జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడవాలి

## –బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ పిలుపు



జడ్చర్ల ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతిని పురస్కరించుకొని జడ్చర్ల మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ పూల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవిద్య అజ్ఞానానికి, కుల వైశ్యమ్యాలే కారణమని గ్రహించిన పూలే, శూద్రవాడల్లో పాఠశాల ల ఏర్పాటు కోసం అవిరళ కృషి చేసి1848లో పూణే లో తొలి పాఠశాలఏర్పాటు చేసి, అణగారిన జీవితాల్లో అక్షర జ్యోతి వెలిగించిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని కొనియాడారు. సామజిక సమానత్వం, సమరత కోసం కృషి చేసినమహాత్మా జ్యోతి బా పూలే ఆలోచనలను ఆచరిస్తూ ఆయన ఆశయాలను సాధించడమే మనము ఆయనకిచ్చే నిజమైన నివాళి, నేటి యువత ఆయన అడుగుజాడల్లో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,కిషోర్ కుమార్,మల్లేష్ యాదవ్, వేణుగోపాల్ రెడ్డి,రామస్వామి మేస్త్రీ,రవికుమార్, కొండల్ యాదవ్,రామస్వామి, యాదయ్య, కుర్మూర్తి, రాజు,పవన్ కళ్యాణ్, దశరథం,నారాయణ,పరమేష్,అశోక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలపై తేనెటీగల బీభత్సం.. 42 మందికి గాయాలు..

ఆదిలాబాద్, ఏప్రిల్ 11: ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలపై ఒక్కసారిగా తేనెటీగలు దాడిచేసిన ఘటనలో 42 మందికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే? అదిలాబాద్ జిల్లా బేల మండలం దౌను గూడా గ్రామపంచాయతీ పరిధిలోని రేణిగుడ గ్రామ సమీపంలో గురువారం ఉదయం 60మంది కూలీలు పలుగు పార, చేతబట్టి, మట్టి తవ్వకనీ పనుల్లో నిమగ్నమయ్యారు. అక్కడే చెట్ల పొదల్లో తేనె తుట్టె నుండి తేనెటీగలు లేచి ఉపాధి హామీ కూలీలపై బీభత్సం సృష్టించాయి.

తేనెటీగలు దాడి చేయడంతో బీతిల్లిన కూలీలు ఉరుకులు పరుగులతో తమ గ్రామం వైపు పరుగు తీశారు. తేనెటీగల దాడిలో తలకు, మెడకు, ముక్కు, చెవులకు గాయాలయ్యాయి. తేనెటీగలు కుట్టగా కొందరికి రక్తపు గాయాలయ్యాయి. ఘటనలో 42 మందికి పైగా కూలీలకు గాయలయ్యాయి. వీరిలో 15 మంది మహిళలు ఉన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉపాధి హామీ అధికారులను, వైద్య సిబ్బందిని అలర్ట్ చేశారు. వెంటనే జిల్లా కేంద్రం నుండి 5 అంబులెన్స్ లను ఘటనా స్థలానికి పంపి మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించారు. రిమ్స్ ఆస్పత్రిలో గాయాల ధాటికి నొప్పి, మంటలతో కూలీలు తల్లడిల్లిపోయారు. రిమ్స్ డైరెక్టర్, డాక్టర్లు వెంటనే చికిత్స అందించారు. వీరి పరిస్థితి అదుపులోనే ఉందని, రెండు రోజుల్లో కోలుకుంటారని వైద్యులు తెలిపారు.

# పూలే ఆశయం సాధనకు కృషి చేద్దాం.. కలెక్టర్ శ్యాంప్రసాద్

కరీంనగర్, ఏప్రిల్ 11: మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్ర, వారు సాధించిన విజయాలు, మంచి సమాజం ఏర్పాటు కోసం వారు చేసిన కృషి అందరికీ తెలియాలని జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుతామన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిబా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. విద్య అందరికీ అందాలని పూలే దంపతులు కృషి చేశారని అదనపు కలెక్టర్ తెలిపారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలన్నారు.

మహనీయుల ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలని, సమాజంలో ఉన్న దురాచారాలు తొలగించేందుకు మహనీయులు తీవ్ర కృషి చేశారని, నవ సమాజ నిర్మాణం కోసం మహనీయులు చూపిన బాటలో మనమంతా నడవాలన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఈశ్వర్

కరీంనగర్, ఏప్రిల్ 11:ముస్లిం సోదరులకు మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పవిత్ర రంజాన్ తెలియజేశారు. గురువారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని చందపల్లిలో ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్ధనల అనంతరం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి ముస్లిం సోదరులను చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలు అత్యంత పవిత్రంగా 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన అనంతరం పవిత్ర రంజాన్ వేడుకల్లో పాల్గొంటారన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రజలను అల్లా చల్లంగా చూసి సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దాసరి ఉష తో పాటు పనులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు బాపులే ఆలోచన విధానాన్ని కొనసాగిద్దాం

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు బాపులే జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జ్యోతిరావు బాపులే ఆలోచన విధానాన్ని కొనసాగిద్దామని అన్నారు. నేటి యువతరం ఆ మహనీయుని ఆలోచనలు, ఆశయాలు తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. జ్యోతిరావు బాపులే ఆనాటి కాలంలోనే అణచివేతకు గురవుతున్న వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు అని అన్నారు. ఆ కాలంలోనే మారుతున్న ప్రపంచానికి,దేశానికి అనుగుణంగా ఉండేందుకు, అణిచివేత నుండి బయటకు రావాలంటే చదువు ఒక్కటే తోడ్పాటు అందిస్తుందని చదువు యొక్క ప్రాముఖ్యతను అనేక మందికి తెలుపుతూ ఎంతోమందిని ఉన్నతమైన మార్గంలో వెళ్లేందుకు ఒక దారి చూపిన గొప్ప విద్యావేత్త అని అన్నారు. మహాత్మ జ్యోతిరావు బాపులే సతీమణి సావిత్రి బాయి పూలే మన దేశంలో మె?ట్టమె?దటి భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని అన్నారు. వారు సమాజంలోని అట్టడుగు కులాల అభివృద్ధికి తోడ్పడు అందించారని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తూ వారు ఉన్నతమైన చదువులు చదివేందుకు వీలుగా ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. వెనుకబడిన తరగతుల వారు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా ముందుకు పోవాలని,వారు ఉన్నత స్థాయిలో ఉండాలని ఆనాడు రాజీవ్ గాంధీ రాజ్యాంగ సవరణల ద్వారా ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మహిళలకు అవకాశం కల్పించారని,18 సంవత్సంల వారికి ఓటు హక్కు ప్రభుత్వాన్ని ఎన్నుకునే బాధ్యత ఇచ్చారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో మహనీయుల జయంతి,వర్ధంతి ఉత్సవాలు జరుపుకునేందుకు వీలుగా,ఈ తరానికి వారి సేవలు తెలిసేలా, వారిని మార్గదర్శిగా తీసుకొని జీవితంలో ముందుకు పోయేలా వారి విగ్రహాలను ఏర్పాటు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్, గంటల ప్రకపుల్కం రాజు, వస్తాదు కృష్ణ,నాగుల మహేష్, ముకుంద రెడ్డి, బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో.. సికింద్రాబాద్ నుంచి ప్రత్యేక రైళ్ళు

సికింద్రాబాద్ ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : వేసవిలో ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ నుంచి పలు రాష్ట్రాలకు ప్రత్యేక రైళ్లను నడిపిస్తు ందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా కేరళలోని కొల్లం పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్ సాంత్రాగాచి లకు రైళ్లను నడుపనున్నామని వివరించారు.సికింద్రాబాద్-సాంత్రాగాచి (07223) రైలు ప్రతి శుక్రవారం బయలు దేరడంతో పాటు ఏప్రిల్ 19 నుంచి జూన్ 29 వరకు 11 ట్రిప్పులు నడుస్తుదని అన్నారు. ప్రతి శనివారం తిరుగు ప్రయాణమయ్యే సాంత్రాగాచి-సికింద్రాబాద్ (07224) రైలు ఏప్రిల్ 20 నుంచి జూన్ 29 వరకు 11 ట్రిప్పులు నడుస్తుందని వివరించారు. ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడలో ఆగుతుందని తెలిపారు. గుంటూరు, విజయవాడ, దువ్వాడ, విజయనగరం, భువనేశ్వర్, కటక్, ఖరగ్‌పూర్ మీదుగా రాకపోకలు కొనసాగిస్తాయని వెల్లడించారు.సికింద్రాబాద్ -షాలివార్ (07225) ప్రత్యేక రైలు ఏప్రిల్ 15 నుంచి జూన్ 24వ తేదీ వరకు ప్రతి సోమవారం, షాలిమార్ -సికింద్రాబాద్(07226) రైలు ఏప్రిల్ 16 నుంచి జూన్ 25 వరకు ప్రతి మంగళవారం బయలు దేరుతాయని తెలిపారు. సికింద్రాబాద్ -కొల్లం (07193) మధ్య ప్రత్యేక రైలు ఏప్రిల్ 17,24, మే 1, 8,15,22,29, జూన్ 5, 12, 19, 26 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి బయలు దేరుతుందని ఎన్‌సీఆర్(రాఅఖీ) అధికారులు వివరించారు. తిరుగు ప్రయాణంలో కొల్లం-సికింద్రా బాద్(07194) రైలు ఏప్రిల్ 19, 26, మే 3,10,17, 24, 31, జూన్ 7, 14, 21, 28 తేదీల్లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ రైలు తెలంగాణలోని నల్గొండ, మిర్యాలగూడ స్టేషన్లలో ఆగుతుందని పేర్కొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఆహ్వానం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేయాల్సిందిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు బహుజన సేన ఆర్గనైజేషన్ సభ్యులు బుధవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆది శ్రీనివాస్ తప్పకుండా వేడుకలకు హాజరావుతానని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బహుజన సేన ఆర్గనైజేషన్ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న అది శ్రీనివాస్ కి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం, లైబ్రరీ ఏర్పాటు చేయాలని ఇచ్చిన వినతి పత్రాన్ని ఆది శ్రీనివాస్ కు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్, ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, వేములవాడ మండల అధ్యక్షుడు నేదురి రాజకుమార్, సింగారపు ప్రశాంత్, నేదురి శ్రీకాంత్, కుమ్మరి దీపక్, నేదురి వంశీ, మహంకాళి బాబు, కల్లేపల్లి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలె జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కోర్టు బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మహాత్మ జ్యోతి రావు పూలె 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ మహిళలకు, బడుగు బలహీనరాలకు,అగ్ర వర్ణ పేదలకు చదువును అందించిన గొప్ప మహనీయుడని, విద్య లేకపోతే జ్ఞానం నశిస్తుందని, జ్ఞానం లేకపోతే అభివృద్ధి లోపిస్తుందని, అభివృద్ధి లేకపోతే సంపాదన నశిస్తుందని గాఢంగా విశ్వసించిన గొప్ప మేధావి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ప్రతి ఒక్కరు జ్యోతి రావు పూలేను ఆదర్శంగా తీసుకొని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవదూత రజనీకాంత్, ఉపాధ్యక్షులు ప్రతాప సంతోష్, మాజీ అధ్యక్షులు పోత్తూరు అనిల్ కుమార్, పెంట రాజు, కే. విద్యాసాగర్ రావు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, గుజ్జె మనోహర్, పంపరి శంకరయ్య ,మహిళ న్యాయవాది అన్నపూర్ణఉన్నారు.

# అల్లా దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11:(నేటినిజం ప్రతినిధి): రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని ఈద్గా వద్ద రంజాన్ వేడుకల్లో బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనల అనంతరం, ముస్లిం సోదరులను ఆత్మీయ అలింగనం చేసుకొని, రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజులు లోక కళ్యాణ ఆర్థం అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉండి సమాజంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకుంటారని అన్నారు. నెలరోజుల ఉపవాస దీక్షలో అనేక సత్ ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు పడి రాష్ట్రమంతా సుభిక్షంగా ఉంటూ ప్రజలు పాడి పంటలతో సుఖసంతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు. రంజాన్ పర్వదినం శాంతి, ప్రేమ, దయ సౌభ్రతుత్వ గుణాలను పంచుతుందన్నారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో తనపై నమ్మకం ఉంచి, గెలుపులో భాగస్వామ్యం అయినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ముస్లిం సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మన లౌకిక దేశంలో అన్ని మతాలు, అన్ని కుల వర్గాల సమానం అన్నారు. వేములవాడ పట్టణంలో జరిగే పండుగలు అన్ని కూడా మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలిచేలా హిందూ, ముస్లిం భాయి భాయి అనేలా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్లు సిరిగిరి చందు, నిమ్మ శెట్టి విజయ్, గోలి మహేష్, శంకర్, బి ఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సర్వర్ బాబు ను , ముస్లిం కమిటీ పట్టణ అధ్యక్షుడు అక్రమ్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ మన్నన్, జర్నలిస్టులు తాహెర్ పాషా, లాయక్ పాషా, రఫీక్, రసూల్ , కలీమ్, రియాజ్, ఖజా నైముద్దీన్, అలీ, మైనారిటీ మత పెద్దలు షేకిఇ మామ్, సర్వర్ పాషా, రజాక్, బషీర్, రఫీక్, ఇంతియాజ్, అన్సర్, సత్తార్, అజ్మత్ పాషా, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చిలుక రమేష్ కూరగాయల కొమురయ్య, పుల్కం రాజు , కనికరపు రాకేష్, షేక్ ఫిరోజ్ పాషా, సాబీర్, సయ్యద్ సాబీర్, ఫెరోజ్, రజాక్, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.






# భక్తి శ్రద్ధలతో ఈద్ ఉల్ ఫితర్

## - ఈద్గాలోముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

## -ప్రేమను పంచండి... స్వార్థాన్ని వీడండి..

## -మత గురువు మౌలానా

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో తో పాటు ఇస్లాం నగర్, ఫాజిల్ నగర్ గ్రామాల్లో రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు గురువారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.. ఉదయాన్నే ప్రార్థన స్థలాలకు చేరుకుని సామూహిక ప్రార్థనలు చేశారు..మత గురువులు బోధించే సందేశాలను శ్రద్ధగా విన్నారు.ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.. లాయిలా హ్ ఇల్లల్లాహు మొహమ్మదుర్ర సూలిల్లాహ్-అల్లాహు అక్బర్ నినాదాలతో వీధులు, మసీదులు, ఈద్గాలు , ఇతర ప్రార్థన స్థలాలన్నీ మారుమోగాయి.. ఈద్-ఉల్-ఫితర్ వేడుక సందర్భంగా కోరుట్ల పట్టణంలో గురువారం రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.. ఉదయం ముస్లిం సోదరులు ప్రార్థన స్థలాలన్నీ కిటకిటలాడాయి.. సామూహిక ప్రార్థనలు అనంతరం మత గురువులు అందించే ధర్మ సందేశాలను విన్నారు.. పట్టణంలోని రెండో బైపాస్ లోని ఈద్గా ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ట్రాఫిక్ అంతరాయం, తోపాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డిఎస్పి నాగేంద్ర చారి, ఇన్చార్జి టౌన్ సీఐ శ్రీనివాస్, ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.. మున్సిపల్, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, ఈద్గాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత వల్ల సామూహిక ప్రార్థనలను 9 గంటల లోపే ముగించారు.. ఈద్గా వద్ద మత గురువు మౌలానా ప్రత్యేక నమాజ్ చేయించి, ముస్లిం సోదరులకు మత సందేశాన్ని అందించారు. అల్లా దయతో అందరూ బాగుండాలని పేర్కొన్నారు. మారుతున్న నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ప్రేమను పెంచాలని స్వార్థన్ని విడాలని అన్నారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు తమ సమీప ముస్లీయేతర స్నేహితులను ఇండ్లకు ఆహ్వానించి సేమియా పాయసం వడ్డించి వారితో ఆనందం పంచుకున్నారు. నమాజ్ కంటే ముందు చిత్ర దానాలు చెల్లించారు. ఈద్గా, మసీద్ ల వద్ద దానధర్మాలు చేశారు. ఈ సందర్భంగా మత గురువు మౌలాన మాట్లాడుతూ సమాజంలో మానవుల మధ్య ప్రేమ, సమానత్వం, సోదర భావం, ఐక్యత ,సామరస్యం, పరస్పర అవగాహన పెంపొందించాలన్నారు. మానవులు పరస్పరం కలిసిమెలిసి ఉండాలని, ఒకరినొకరు అర్థం చేసుకోవాలని మనసులో ని కల్మషాన్ని కడిగేసి గుండె నిండా ప్రేమను నింపుకోవాలని అన్నారు. ఎవరికి కష్టమొచ్చినా అందరూ బాధపడాలని మనం సంతోషంలో అందరిని భాగస్వాములు చేయాలన్నారు.. రంజాన్ మాసంలో అలవర్చుకున్న ప్రేమ, సహనం, త్యాగం, పరోపకారం సుగుణాలను మిగతా 11 నెలల్లో కూడా ఆచరించాలన్నారు. దేవుడు మానవాళి పై కురిపించిన అనుగ్రహాలన్నిటిలో పవిత్ర ఖురాన్ అవతరణ గొప్ప అనుగ్రహమన్నారు.. మానవుడి భౌతిక అవసరాల కోసం సృష్టిలో అనేక ఏర్పాట్లు చేసిన దైవం వారి పారలౌకిక సాఫల్యాన్ని ఖురాన్ ద్వారా మార్గదర్శకత్వం చేశాడని రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఉపవాస దీక్షలతో కూడిన శిక్ష ఇచ్చాడని అన్నారు.. రంజాన్ లో అలవర్చుకున్న క్రమశిక్షణ మిగతా జీవితంలో ఆచరించాలని తన సందేశంలో సూచించారు.. ఉపవాస వల్ల పేదవారికి ఆకలి బాధలు తెలియాలన్నారు. సమాజంలో పేద సాదన పట్ల బాధ్యతతో మసలు కోవాలని పరుల కష్టసుఖాల్లో పాలుపంచుకోని మేమున్నామన్న భరోసా కల్పించాలన్నారు.. ప్రతి ఒక్కరు ధర్మాన్ని ఆచరించడానికి ప్రయత్నిస్తే చెడులు, దుర్మార్గులు గణనీయంగా తగ్గిపోతాయి అన్నారు. ప్రేమ, పరోపకారం సామరస్యానికి ప్రతీక అయిన రంజాన్ స్ఫూర్తి నిరంతరం కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. రెండో బైపాస్ ఈద్గాలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, గోలి మహేష్, సిరిగిరి చందు,శంకర్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు , కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి, చిలక రమేష్ కూరగాయల కొమురయ్య, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కనికరపు రాకేష్ , పుల్కం రాజు, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.వారు ముస్లిం సోదరులకు అలాయ్ బలాయ్ లు చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలిపారు.. ముస్లిం సోదరులు వారికి సీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.




# బండి సంజయ్ కు ఓట్లు అడిగే అర్హత లేదు బిఆర్ఎస్ అధికార ప్రతినిధి

## – బి ఆర్ ఎస్ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి

కరీంనగర్, ఏప్రిల్ 11:(నేటినిజం ప్రతినిధి) ఓ గుడి,బడి కానీ, కనీసం ఐదు రూపాయలు కూడా తీసుకురాని బండి సంజయ్ ఏ అర్హతతో ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. మండల కేంద్రంలో మీడియా ప్రతినిధుల సమావేశంలో బిఆర్ఎస్ అధికార ప్రతినిధి,,శాతరాజు యాదగిరి, మాట్లాడుతూకరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీగా బండి సంజయ్ కుమార్ ఐదేళ్లలో ఓ గుడి,బడి కానీ, కనీసం ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో బిజెపికి 400ల సీట్లు వస్తున్నాయని ప్రధాని మోడీ అంటున్నారు కదా, అందులో బండి సంజయ్ లేకున్నా అయ్యేది ఏం లేదు, గడిచిన ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాని బండి సంజయ్ ఏ అర్హతతో ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఆరు గ్యారెం టీలతో పేరుతో అబద్ధాల పునాదులపై ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుపై,సాగునీటి సమస్య రైతుల సమస్యలు, వ్యవసాయ రైతులకు రెండు లక్షల రుణమాఫీ వంటి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపై రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిని బండి సంజయ్ ఎందుకు ప్రశ్నించడం లేదు. అన్నారు,బండి సంజయ్ నోరు తెరిస్తే మతాల మధ్య సిచ్చులు పెట్టి, శ్రీ రాముడి పేరును రాజకీయం చేస్తూ ఓట్లు అడగడం, మాట్లాడితే బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ను విమర్శించడం,ఎన్నికలు వచ్చేముందు పాదయాత్రలు, జైత్రయాత్ర లు మొదలుపెట్టడం తప్పప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు. సమైక్యాంధ్ర పాలనలో వివక్షకు గురైనీళ్ళు,నిధులు,నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం పుట్టింది,ఉద్యమానికి ఊపిరి, కొట్లాడి సాధించిన తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేసింది. తెలంగాణ ఉద్యమంలోకేసీఆర్ వెన్నంటే ఉండి క్రియాశీలక పాత్ర పోషించిన బోయినపల్లి వినోద్ కుమార్ తను ఎంపీగా ఉన్న ఐదేళ్ల కాలంలో 2014నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు స్మార్ట్ సిటీ, కొత్తపల్లి-మనోహరబాద్ రైల్వేలైన్, కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారుల నిర్మాణం

ట్రిబుల్ ఐటీ, 50 కోట్ల వ్యయంతో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేపట్టి అన్ని రంగాలను అభివృద్ధి పరిచిన వ్యక్తి బోయిన్పల్లి వినోద్ కుమార్ అని,మళ్ళీ పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు వినిపించాలంటే ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి బోయిన్పల్లి వినోద్ కుమార్ భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. శాతరాజు యాదగిరి అన్నారు.



స్వర్ణలక్ష్మణరావు సాహిత్య & సేవా సంస్థ- నిజామాబాద్
తేది: 14-04-2024 ఆదివారం ఉ॥ 10.00గం॥లకు
ఉగాది కవి సమ్మేళనము, జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవం
మరియు
బైస దేవదాసుగారి "ఆలోచనల ఆవిష్కరణ" పుస్తకావిష్కరణ
సభాధ్యక్షులు: గౌ॥ శ్రీ దారం గంగాధర్ గారు (ప్రముఖ కథా రచయిత)
ముఖ్య అతిథి: మరియు పుస్తకావిష్కర్త: గౌ॥ శ్రీ డా॥ నందిని సిధారెడ్డి గారు (తెలంగాణ రాష్ట్ర పూర్వ తెలుగు అకాడమీ చైర్మన్)
విశిష్ట అతిథులు: గౌ॥ డా॥ శ్రీ నాళేశ్వరం శంకరం గారు (తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షులు)
గౌ॥ శ్రీ బైస దేవదాసు గారు (నేటినిజం దినపత్రిక సంపాదకులు)
ప్రత్యేక అతిథులు: గౌ॥ శ్రీ వి.పి. చందన్‌రావు గారు (సభా సామ్రాట్)
గౌ॥ శ్రీ పెందోట వెంకటేశ్వర్లు గారు (బాల సాహిత్య పీఠం అధ్యక్షులు)
ఆత్మీయ అతిథులు: గౌ॥ శ్రీ కటకం రమేష్‌గారు (టి.ఆర్.టి.ఎఫ్.రాష్ట్ర అధ్యక్షులు)
గౌ॥ శ్రీ కావలి అశోక్ కుమార్‌గారు (టి.ఆర్.టి.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)
వేదిక: విశ్వోదయ టక్నో స్కూల్, ఆర్యనగర్ బ్యాంక్ కాలనీ హైదరాబాద్ రోడ్, నిజామాబాద్.
- స్వర్ణ మమత
వ్యవస్థాపక అధ్యక్షురాలు

# ఒంగోలులో పొట్టు పొట్టు కొట్టుకున్న టిడిపి, వైసిపి పార్టీల కార్యకర్తలు

ఒంగోలు ఏప్రిల్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఆంధ్రప్రదేశ్ లో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపిలు వరస ప్రచారాలతో హోరెత్తిస్తున్నారు. తాజాగా టిడిపి, వైసిపి పార్టీల కార్యకర్తలు పొట్టు పొట్టు కొట్టుకున్న సంఘటన ఒంగోలులో చోటుచేసుకుంది. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఒంగోలులో ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి, టిడిపి కార్యకర్తలు బుధవారం రాత్రి ఘోరంగా కొట్టుకున్నారు.

విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్నారు వైసిపి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్. దీంతో మరోసారి తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. రంగంలోకి దిగిన పోలీసులు ఇరుపార్టీల కార్యకర్తలను చెదరగొట్టి, గాయపడిన వారిని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com